
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 7 జులై 2023





కుష్టు వ్యాధి నివారణపై అవగాహన



ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్‌టిఆర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని ప్రజలకు కుష్టు వ్యాధి నివారణకు తీసు కోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ఈ వ్యాధి వల్ల కలిగే అంగవైకల్యాలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం జిల్లా కుష్టు ఎయిడ్స్ టి.బి. నియంత్రణ అధికారి డాక్టరు పి.ప్రమీల , డిఎన్‌ఎంఒ డాక్టర్ సిహెచ్ సురేంద్రబాబు, పిటి డి.నరసింహులు, పిఎంఒ ఎం మల్లయ్య, డిపిఎంఒ ఎస్‌వి ప్రసాద్ ఆచారి, ఎపిఎంఒ వై.రమణారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్పర్శ లేని, రాగిరంగు మచ్చలు ఉన్న ప్రతి ఒక్కరి గుర్తించి కుష్టు రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలన్నారు. 16వ తేది వరకు లెప్రసీ కేసు నిర్ధారణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు వైద్య ఆరోగ్య సిబ్బందికి సహకరించాలన్నారు.

ప్రభుత్వ విధానాలతోనే వ్యవసాయ సంక్షోభం..

రైతులను నష్టాల్లో కూర్చుతున్నారు.. - సదస్సులో ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్

ప్రజాశక్తి-నెల్లూరు

దేశంలో ప్రభుత్వ వినాశకర విధానాల ఫలితంగానే వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ అన్నారు. గురువారం ఏపి రైతు సంఘం, ఏపి కౌలు రైతు సంఘం, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని టౌన్‌హాల్లో 'వ్యవసాయ రంగం సంక్షోభం-ప్రభుత్వ విధానాలపై' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. కృష్ణన్ మాట్లాడుతూ దాదాపుగా 30 సంవత్సరాల నుంచి దేశంలో వ్యవసాయం, సంక్షోభంలో ఉందని, దాని పర్యావసానంగా రైతాంగం దీనావస్థలో కొట్టుమిట్టాడుతుందన్నారు. 1991లో కేంద్రంలో అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సరళీకరణ విధానాలు అమలు చేయడంతో ఏడాది కాలంలోనే నూతన న్యూ అగ్రికల్చరల్ పాలసీ అమలు చేశారన్నారు. ఈ విధానాలు అమలు చేయడంతో మన దేశంలోని వ్యవసాయం, రైతాంగ రంగాలు సంక్షోభంలో పడిపోతాయని, 1992లో అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘాలు ఉద్యమాలు చేశాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ విధానాల కోసం ఉద్యమాలు ప్రారంభమయ్యాయన్నారు. 1995 నుంచి 2014 వరకు దాదాపుగా 25 సంవత్సరాలు 3 లక్షల కంటే ఎక్కువ మంది సంక్షోభంలోని రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ప్రభుత్వమే ప్రకటించిందన్నారు. ఈ



మాట్లాడుతున్న విజ్జు కృష్ణన్

సంక్షోభం వల్ల వాస్తవానికి ఇంకా ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. 2014 ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీకి కేంద్రంలో అధికారం కట్టబెడితే సంక్షోభాన్ని అధిగమిస్తామని, ప్రజలకు మంచి రోజులు వస్తాయని హామీలు చేశారన్నారు. రైతులకు ఆదాయం రెట్టింపు చేస్తామని, పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు మద్దతు ధరలు ప్రకటిస్తామని, విత్తనాలు, పురుగుల మందులు , ఎరువులు సబ్సిడీతో అందజేస్తామని హామీలు ఇచ్చారన్నారు. తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తామంటూ ఆర్భాటంగా హామీలు చేశారన్నారు. ఉపాధి హామీ పథకంలో ఏడాది కాలంలో 200 రోజుల పని అవకాశం కల్పించి అధికంగా కూలీ రేట్లను ఇస్తామని చెప్పిందన్నారు. పంట నష్టం వాటిల్లితే రైతులను ఆదుకునేందుకు

ఇన్సూరెన్స్ చేస్తామన్నారు. అన్ని పొలాలకు విధిగా సాగునీటిని అందజేస్తామంటూ రైతాంగాన్ని నమ్మబలికి అధికారంలోకి వచ్చిందన్నారు. నాటి నుంచి నేటి వరకు రైతాంగానికి బిజెపి చేసిన ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదన్నారు. ఎఐకెఎస్ నాయకత్వం కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వారం రోజుల తరువాత చేసిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే ఎన్నికల్లో అనేక హామీలు చేస్తామని అవి కేవలం ఓట్లకోసమేనని చెప్పారన్నారు. 2014 నుంచి 2023 వరకు విత్తనాలు, ఎరువులు ఇలా అన్ని ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. ఆర్థిక సరళీకరణ విధానంలో ధరలు పెంచడం కార్పొరేట్ కంపెనీలకు అప్పగించిందన్నారు. ఉపాధి హామీ పథకంలో ఏడాది 200 రోజులు పని కల్పిస్తామని చెప్పిన బిజెపి నేడు 40 రోజులు మాత్రమే పని చూపిస్తుందన్నారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయాన్ని, రైతాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు మూడు నల్ల చట్టాలు అమలు చేసేందుకు కుట్రపన్నిందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగం 500 రోజులు ఉద్యమం చేసి 750 మంది రైతాంగం తమ ప్రాణాలను అర్పించి, ప్రపంచంలో ఇప్పటి

వరకు జరగని రీతిలో ఐక్య పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి నల్లచట్టాలను అమలు చేయకుండా అడ్డుకున్నామన్నారు. ప్రస్తుతం విద్యుత్ సంస్కరణల పేరుతో స్మార్ట్ మీటర్లు బిగించి రైతులను నష్టాల ఊబిలోకి నెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. మద్దతు ధరలు ప్రకటించకుండా రైతులకు బిజెపి ప్రభుత్వం ద్రోహం చేస్తుందన్నారు. మోడీది ప్రజా వ్యతిరేక ప్రభుత్వమన్నారు. కేంద్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసుకునేందుకు రైతాంగం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అటువంటి పోరాటానికి జిల్లా రైతాంగం పూర్తి మద్దతు ప్రకటించాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ దేశంలో ఒక్క రైతు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరూ తాము చేసే వృత్తిలోనే కొనసాగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రైతులు మాత్రం తన బిడ్డ ఎట్టిపరిస్థితుల్లో వ్యవసాయ రంగంలోకి అడుగుపెట్టొద్దని భావిస్తున్నారని, ఎందుకంటే తాము కష్టపడి పంట పండిస్తే చివరకు అప్పు తప్ప ఆదాయం రావడం లేదన్నారు. ఈ సదస్సుకు ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కె.అజయ్‌కుమార్, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, ఏపి కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు, పులిగండ్ల శ్రీరాములు పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

10,11 తేదీల్లో
కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా
పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :ఈనెల 10, 11 తేదీల్లో అంగన్‌వాడీలు 36 గంటల పాటు కలెక్టరేట్ వద్ద నిర్వహించతలపెట్టిన ధర్నాకు అధిక సంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొని విజయవంతం చేయాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. గురువారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ విస్తృత సమావేశం నిర్వహించింది. తొలుత 36 గంటల ధర్నా సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం మాట్లాడుతూ అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ ను పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అందజేయాలని



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 13500 రూపాయలు ఇస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం 11,500 మాత్రమే ఇస్తున్నారన్నారు. 2020 నుండి జిల్లా వ్యాప్తంగా చెల్లించాల్సిన పెండింగ్ జీతాలను ఇవ్వాలన్నారు. శ్రామిక మహిళా కన్వీనర్ డి.అన్నపూర్ణమ్మ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎల్.వి.శేషమ్మ, రజిని, జాయింట్ సెక్రెటరీ కామాక్షి, సంపూర్ణమ్మ, సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు జనార్ధన్‌కు సతీవియోగం

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ మండలంలోని కొత్త వెల్లంటి సిపిఎం శాఖ మాజీ కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ భార్య అరుణమ్మ (43) గురువారం మతి చెందారు. ఈమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఆమె చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని స్వగ్రా మానికి తీసుకొచ్చారు. విషయం తెలు సుకున్న సిపిఎం నాయకులు అరుణమ్మ మతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించినవారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం సీనియర్ నేత చంద్ర రాజగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, పొట్టేపాలెం చంద్రమౌళి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, తిరకాల దయాకర్, సిపిఎం మండల కార్యదర్శి



అరుణమ్మ భౌతికఖాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఆలూరు తిరుపాలు, ముత్యాల నాగయ్య, ఎగ్గోలు.భాస్కర్, జానా లక్ష్మీ ప్రసాదు, పల్లవరపు చెంచయ్య, పల్లవరపు సుబ్రహ్మణ్యం, ఏ అనిల్, బి వెంకటసుబ్బయ్య, ఏ. అనంతయ్య తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళు లు అర్పించారు. జనార్ధన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మార్కాపురం పరిశీలకులుగా రాజానాయుడు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడును నియమించారు. ఈ మేరకు మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి, సమన్వయ లోపాలను సరిదిద్దేలా, రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా చర్యలు ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు సమాచారం. స్థానిక నాయకులను సమన్వయ పర్చుకుంటూ, నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి కందుల నారాయణ రెడ్డి తో ఎప్పటికప్పుడు చర్చించి తగు విధంగా ముందుకు సాగాలని అదినాయకత్వం నుంచి ఆదేశాలు అందినట్లు రాజా నాయుడు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించి సహాయ సహకారాలు అందిస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శులు నారా లోకేష్, బీద రవిచంద్ర, మాజీ మంత్రులు పొంగురు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అబ్దుల్ అజీజ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.



రాజా నాయుడు

జగ్జీవన్‌రామ్‌కు నివాళి

వెంకటాచలం : స్థానిక టిడిపి కార్యాలయంలో ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. టిడిపి తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయుడు మాట్లాడారు. జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. ఆత్మకూరు ఆదిశేషు, కూరపాటి మస్తానయ్య, తాళ్లపాక సునీల్ , మందల మని, సండి రమణయ్య, బత్తల సతీష్, కడివేటి శేషయ్య, సౌరకాయ ఏడుకొండలు, తురక సుధాకర్ ఉన్నారు.

అవినీతి సొమ్ము కక్కిస్తా..

-బాబు వస్తారు...మార్పు తెస్తారు..!
-బుచ్చిలో నారా లోకేష్ పాదయాత్ర
-తండ్రి పేరు ప్రసన్న చెడగొట్టారు.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :తాము అధికారంలోకి వస్తే ఎంఎల్ఎ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అవినీతిపై సిట్ వేస్తామని, అవినీతి సొమ్ము కక్కిస్తామని టిడిపి యువనేత నారా లోకేష్ అన్నారు. గురువారం నెల్లూరు జిల్లా కోవూరు నియోజవర్గం బుచ్చిరెడ్డిపాళెం గ్రామంలో ఆయన బహిరంగ సభలో మాట్లాడారు. ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తన తండ్రి పేరును చెడగొట్టారన్నారు. ఎంఎల్ఎ అవినీతిపై సిట్ వేస్తామని, అవినీతి సొమ్ము కక్కిస్తామన్నారు. ఎంఎల్ఎ అవినీతి వల్ల అనేక మంది రైతులు నష్టపోయారన్నారు. వరి రైతులకు రూ. 3400 కోట్లు



నష్టపోయారన్నారు. ఇసుక దోపిడీ, కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేటలో ఇసుక అక్రమంగా దోపిడీ చేస్తున్నారన్నారు. చేపలు, రొయ్యల చెరువు కొట్టుకుపోయారన్నారు. బ్యాం కులను దోపిడీ చేశారన్నారు. రూ.8 కోట్లు కొట్టేశారన్నారు. కనిగిరి రిజర్వా యర్‌లో మట్టితవ్వేశారన్నారు. రూ. 84 కోట్లతో చేపట్టిన మలిదేవి కాలువలో 25 శాతం ఎంఎల్‌ల పుచ్చుకున్నారని విమర్శించారు. రియల్ ఏస్టేట్ ద్వారా రూ.100 కోట్లు సంపాదిం చారన్నారు. 2019 ఎన్నికల్లో రూ.50 కోట్లు అప్పులుంటే రూ. 1500 కోట్లు సంపాదించారన్నారు. కోవూరు నాలుగు సంవత్సరాల నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలను కాపాడు కుంటానన్నారు. కోవూరులో భారీ మెజార్టీలో టిడిపిని గెలిపించాలన్నారు. వైసిపికి వడ్డీతో సహ చెల్లిస్తానన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన బెజవాడ గోపాల్‌రెడ్డి జన్మించిన గడ్డ కోవూరు అన్నారు. కీర్తిశేషులు ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తరువాత మొదట పార్టీలో చేరిన వ్యక్తి బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన బెజవాడ పాపిరెడ్డి అన్నారు. లోకేష్ వెంట టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈనెల 20న కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్మికులు నగర మేయర్ పొట్లూరి స్రవంతికి అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో గత 40 ఏళ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులు వివిధ రకాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. పలుమార్లు అర్జీలు ఇచ్చినా సమస్యలు పరిష్కారంకు నోచుకోలేదని అన్నారు .పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం బెనిఫిట్స్ అందక లక్షల రూపాయలు వైద్య సదుపాయం కోసం ఖర్చు చేస్తున్నారన్నారు. నగర పాలక సంస్థలో పనిచేస్తూ మరణించిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేయుచున్న కార్మికులకు హెల్త్ అలవెన్స్,రిస్క్ అలవెన్స్, టెక్నికల్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం పరిధిలో పరిష్కరించాల్సిన సమస్యలు



మేయర్ స్రవంతికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తక్షణమే పరి ష్కరించాలని లేనిపక్షంలో జూలై 20వ తేదీ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్ట డిస్తామని హెచ్చరిం చారు. సిపిఎం నగర ,రూరల్ కార్య దర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల కిష్టయ్య, సిఐటి యు రూరల్ అధ్యక్ష కార్య దర్శులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బీపీ నరసింహ, ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, దేశ మూర్తి, ఆనంద్,కష్ణ,కిరణ్, మారుతి, లోకేష్,శ్రీనివాసులు, సుజాతమ్మ,వజ్రమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

జగనన్న మళ్లీ రావాలి..
సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కృషిచేయాలని, ఆయన వస్తే రాష్ట్రం రూపు రేఖలే మార్పు చేస్తారని రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం స్దానిక వైసిపి జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న జగన్ మోహన్ రెడ్డిని మరోసారి 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. మార్కెట్ లో సామాన్య కార్యకర్తగా ఉన్న తనను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తించి సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ పరిశీలకులుగా నియమిం చారన్నారు. వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా ప్రస్తుతం వైసిపి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్ష పదవిని తనపై ఎంత నమ్మకం ఉంచి నియమించినందుకు రుణపడి ఉంటానన్నారు.తనకు పదవి వచ్చేందుకు సహకరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు సజ్జల రామకష్ణారెడ్డి, విజయ్ సాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, బాలినేని శ్రీనివాసులు రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదాల ప్రభాకర్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



సుధీర్‌కుమార్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కాకాని



వెంకటాచలంలో..

ప్రజాశక్తి - వెంకటాచలం

అర్హులందరికీ సంక్షేమ పథకాల అందించడమే లక్ష్యంగా సిఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం మండలంలోని గురువారం చవటపాలెం గొలగమూడి గ్రామ సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికేట్లు అందజేశారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి రాబోయే 2 నెలల్లో సర్వేపల్లి నియోజక వర్గంలో భూముల సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు పొదలకూరు మండలం ఆర్.వై.పాలెం, కనుపర్తి, మనుబోలు మండలం వీరంపల్లి, వెంకటాచలం మండలం చవటపాలెం, గొలగమూడి గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలను మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. తొలుత స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. లబ్ధి దారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందజే శారు. డి ఎల్ డి ఓ వసుమతి, ఎంపీడీవోలు నగేష్ కుమారి, వెంకటేశ్వర్లు, తాసిల్దార్లు వీర వసంత కుమార్, శివ కష్ణయ్య, సుధీర్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మండల వెంకట శేషయ్య మండల కన్వీనర్ కొనదన మోహన్ నాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : జగనన్న సురక్ష లాంటి పథకం దేశంలో ఎక్కడ లేదని, ప్రజలకు నేరుగా అవసరమైన సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి ఈ పథకాని తీసుకొచ్చినట్లు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని అన్నేబోయినపల్లి, చినపవని గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. చినపవనిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ కార్యల



లింగసముద్రం మండలంలో...

యాలు చుట్టు తిరగకుండా గ్రామంలోనే సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు తెలిపారు.చినపవని గ్రామం అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డికి గ్రామ సర్పంచ్ దామా సీతారామయ్య కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంఎల్ గ్రామస్తులకు సర్టిఫికెట్లు అందజేశారు. తొలుత అన్నేబోయినపల్లిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు సర్టిఫికెట్లు అందజేశారుకందుకూరు ఎఎంసి వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీని వాసులు,ఎంపిడిఓ శేషుబాబు, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,చినపవని సర్పంచ్ దామా సీతారామయ్య, వైసిపి నాయకులు అల్లం రాజేష్,చీమల శ్రీనివాసులు, సర్పంచ్‌లు పేలపల్లి మహేష్,డబ్బుగొట్టు మల్లిఖార్జున, ఎంపిటిసి దగ్గు వెంకటేశ్వర్లు ఉన్నారు.

రోడ్ల మరమ్మతులకు రూ.13.50 కోట్ల నిధులు

పొదలకూరు : పొదలకూరు నుంచి సంగం, సోమశిల, మనుబోలుకు వెళ్లే రహదారుల నిర్మాణాల మరమ్మతులకు రూ. 13. 50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆర్‌వై పాలెం, కనుపర్తి గ్రామాల్లో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఆదాయ, కుల, జనన, మరణ వివాహ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తొలుత ఆయన స్వాతంత్ర సమరయోధుడు బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పొదలకూరు జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి సోమ అరుణమ్మ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. గపాల్ రెడ్డి, పి. రమణారెడ్డి, వి శ్రీనివాసులు రెడ్డి,ఎం. శేఖర్, వేణు మండల తహశీల్దార్ వీరవసంత కుమార్, ఎంపిడిఒ నగేష్ కుమారి ఉన్నారు.

సచివాలయ ఉద్యోగిపై కేసు నమోదు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : సచివాలయ ఉద్యోగిపై కేసు నమోదైన ఘటన వలేటివారిపాలెంలో జరిగింది. ఎస్ఐ మహేంద్రనాయక్ తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రమైన వలేటివారిపాలెం గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రవివర్మ అనే ఉద్యోగి, ఇదే మండలం అయ్యవారిపల్లె గ్రామంలో వాలంటీరుగా పని చేస్తున్న ఒక మహిళకు సెల్‌ఫోన్‌లో అసభ్యకర మెసేజ్‌లు పంపాడు. దీంతో ఆమె, వారి కుటుంబ సభ్యులు కలిసి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు 354డి, సెక్షన్ 2 కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురువారం తెలిపారు. కాగా ఈ కేసు విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు మండల స్థాయి అధికారులు, అధికార పార్టీ నేతలు, కొందరు ప్రజాప్రతినిధులు విశ్వప్రయత్నాలు చేసినట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగికి గాయాలు

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం మండలం ఆర్.ఆర్ పాలెం బస్టాండ్ వద్ద రెండు రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో మొగిలిచర్ల గ్రామ సచివాయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తుమ్మల దీప మొగిలిచర్ల గ్రామం నుంచి లింగసముద్రం వస్తున్న సమయంలో ఆమె వస్తున్న స్కూటీని కారు ఢీకొనగా ఆమెకు గాయాలయ్యాయి.గాయాలైన దీపను చికిత్స నిమిత్తం 108 వాహనంలో కందుకూరు తరలించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన దీప ఇచ్చిన ఇంటిమేషన్ మేరకు ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు టిడిపి సమావేశం

లింగసముద్రం : నేడు లింగసముద్రంలోని టిడిపి మండలం కార్యాల యంలో టిడిపి సమావేశం జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరవుతారని తెలిపారు.

చెముడుగుంటలో దారుణం

వెంకటాచలం : మండలంలోని చెముడు గుంటలో బుధవారం అర్ధరాత్రి దారుణం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మండలంలోని చెముడుగుంట పంచాయతీ కుంకుమపూడి గ్రామానికి చెందిన తాటిపర్తి శ్రీనివాసులు, తాటిపర్తి మణెమ్మ(26) అనే భార్యాభర్తలు రక్తపుమడుగులో పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. దీంతో వెంకటాచలం సి ఐ గంగాధర్ రావు ఎస్ఐ అయ్యప్పలకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన శ్రీనివాసులు ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. కుటుంబ కలహాలతో విడివిడిగా ఉంటున్న భార్యాభర్తలు వేర్వేరు గ్రామాల్లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో చెముడుగుంట గ్రామంలో రోడ్డు ప్రక్కప్రక్కనే ఉన్న జామయిల్ తోటలో ఒకరు శవమై, మరొకరు కొన ఊపిరితో ఉండగా స్థానికులు గుర్తించారు. శ్రీనివాసులుకి గొంతు పై బలమైన గాయం కావడంతో మాట్లడలేని స్థితిలో ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు. భార్యాభర్తలు ఇద్దరు ఒకరినొకరు దాడి చేసుకున్నారా.. లేక మూడో వ్యక్తి ఉన్నారనేది విచారణలో తేలనుంది. ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు. మణెమ్మ వేదయపాలెంలో అద్దె ఇంట్లో తన ఇద్దరు పిల్లలు సుశాంత్ (6), బిట్టు(4) ఇద్దరు మగ పిల్లలతో ఒంటరిగా ఉండేది. క్లూస్ టీమ్ నమూనాలను సేకరించింది. వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహ్మద్‌లను 'బిసి -ఇ'లుగా గుర్తించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో మహమ్మద్ అని ఇంటి పేరు ఉంటే విఆర్వోలు, తహశీల్దార్లు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని, ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలంటూ ఆవాజ్ జిల్లా కమిటీ కలెక్టరేట్‌లోని ఎఒ షఫీకి వినతిపత్రం అందజేసింది. గురువారం జిల్లా ఆవాజ్ కమిటీ వినతిపత్రం అందజేస్తూ మహమ్మద్ సర్టిఫికెట్ లు ఇవ్వాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన పలు ఉత్తర్వులను అనుసరించి రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో మహమ్మద్ లకు ఇచ్చిన సర్టిఫికెట్లు అందజేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాంద్ భాషా, షేక్ నజీర్ బాషా, షేక్ ఫయాజ్, షేక్ హుమయూన్, సయ్యద్ మీరా, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు



విత్తనాలు పంపిణీ

కందుకూరు :మండలంలోని జి మేకపాడులో సర్పంచి జి బ్రహ్మయ్య అధ్వర్యంలో రైతులకు కంది రకం ఎల్అర్జి 52 మినికిట్స్ ఉచితంగా గురువారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల వ్యవసాయాధికారి వి రాము మాట్లా డుతూ మండలానికి మొత్తం 12 క్వింటాల్లు మంజూరయ్యాయని, జి మేకపాడు గ్రామానికి 7 క్వింటాలు ,మిగిలినవి ఇతర గ్రామాలకు మంజూరయ్యాయని తెలిపారు.

ఆర్‌టిసి కార్మికుల ధర్నా

నెల్లూరు :నెల్లూరు 2 డిపో మేనేజర్ కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా రెండో రోజు కార్మికులు ధర్నా చేపట్టారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కట్టా. సుబ్రహ్మణ్యం, జిల్లా సహాయ కార్యదర్శి కె.కె మూర్తి, నెల్లూరు వన్ డిపో కార్యదర్శి ఎస్ . జయ రామయ్య, నెల్లూరు టు డిపో అధ్యక్షులు ఎస్.కె. ఖయ్యూం, కార్యదర్శి కె. చంద్రయ్య. కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్

నెల్లూరు : ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల కింద చేపట్టిన నూతన గ్రామ/వార్డు సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఎంహరి నారాయణన్ పేర్కొన్నారు.సిఎస్ కె ఎస్ జవహర్ రెడ్డి గురువారం సచివాలయం నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ పలు అంశాలపై సమాధానం ఇచ్చారు.

జర్నలిస్ట్ రాజశేఖర్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి:అల్లూరు మండలంలో ప్రజాశక్తి రిపోర్టర్‌గా పనిచేస్తూ, రాజశేఖర్ హఠాన్మరణం తోటి జర్నలిస్టులందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. దీంతో గురువారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో జర్నలిస్టులు ఆయన ఆకాల మరణానికి చింతిస్తూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు ,జర్నలిస్ట్ క్లబ్ ముఖ్యులు, ఒలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా జర్నలిస్ట్‌గా వివిధ పత్రికలలో పనిచేస్తూ ప్రస్తుతం అల్లూరు మండల ప్రజాశక్తి రిపోర్టర్‌గా పనిచేస్తు బుధవారం హఠాన్మరణం చెందడం జర్నలిస్టులందరికీ తీరని లోటన్నారు. పత్రికా రంగంలో మంచి రిపోర్టర్ గా పేరు తెచ్చుకొని చిన్న వయస్సులో గుండె పోటుతో చనిపోవడం మనసును కలిచివేసిందన్నారు. జర్నలిస్ట్ గా సుమారుగా కొద్ది సంవత్సరాలుగా సేవలందించిన రాజశేఖర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జర్నలిస్టులు కోటేశ్వరరావు, శ్రీధర్, కిషోర్, నారాయణ, మస్తాన్, భాస్కర్, ప్రసాద్, అలీమ్, రమణయ్య, రసూల్, జయరాజ్, సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

చెత్త బుట్టలు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని చెత్తను సేకరించి పారిశుధ్య కార్మికులకు గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సచివాలయం ప్రాంగణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ 4వ వార్డు కౌన్సిలర్ కోడూరు కొసల్యమ్మ కార్మికులకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 3,4,21 వార్డుల పరిధిలో శుభ్రంగా ఉంచేందుకు చెత్త సేకరించి కార్మికులకు వారి పనికి అనువుగా ఉండేలా ఈ చెత్త బుట్టలను పంపిణీ చేశారు. మున్సిపాల్టీని పరిశుభ్రంగా ఉంచేందుకు చెత్త బుట్టలు ఉపయోగపడతాయని తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రిజ్వాన్, మున్సిపల్ కమిషనర్ బి. నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



హైస్కూల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-సంగం:మండలంలోని గాంధీ జన సంఘం జెడ్పీ హై స్కూల్‌ను జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.విద్యాబోధన తీరు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాడు-నేడు పనులను పరిశీలించి మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ప్రతిరోజూ విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విద్యా కనుక కిట్లను ప్రతి పాఠశాలకు పూర్తిస్థాయిలో అందించామని తెలిపారు.కార్యక్రమంలో ఎంఇఒలు జానకిరామ్, మల్లయ్య ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువగళంపై విమర్శలు మానుకోవాలి

ప్రజాశక్తి-కలిగిరి : ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబం అభివృద్ధి కన్నా అవినీతి ఎక్కువగా చేశారని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇన్‌ఛార్జ్ రాజగోపాల్ రెడ్డి పరిచయ కార్యక్రమానికి పోదుపు మహిళలు, ఆశ వర్కర్లు, ఉపాధి హామీ పథకం కూలీలు తరలించుకుపోవడం సిగ్గుచేటన్నారు. నారా లోకేష్ జిల్లాలో చేస్తున్న యువగళం పాదయాత్రకు పెరుగుతున్న ఆదరణ ఓర్వలేకనే జిల్లా వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, కార్యదర్శి కాకు మహేష్, వేళ్ల నరేంద్ర, జయరామిరెడ్డి, వేణు, అబ్బయ్య చౌదరి పాల్గొన్నారు.

అందరికి అందుబాటులో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పైసా ఖర్చు లేకుండా ఫ్రీగా సర్టిఫికెట్లు అందజేయడం ఇది ఒక అద్భుతమైన పథకమని స్థానిక వైసిపి నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇరిగేషన్ సచివాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుమారి గోపారం వెంకట రమణమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. నాగేశ్వరరావు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్ కుమార్ రెడ్డి, రిజ్వాన్, గుసారాయులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

యువగళాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కావలి:నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన "యువగళం పాద యాత్ర "ను విజయవంతం చేయాలని టీడీపీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు పిలుపు నిచ్చారు.ఈ రూట్ మ్యాప్ ను గురువారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో వివరించారు. శుక్రవారం సాయంత్రం 6గంటలకు పైడేరు మీదుగా అల్లూరు మండలంలో ఈ పాదయాత్ర కావలి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని తెలిపారు.రాత్రికి అల్లూరులోని రాకేష్ హాస్పిటల్ ఎదురుగా నున్న ఖాళీ స్థలం లో రాత్రి బస చేస్తారన్నారు.8వ తేదీ ఉదయం 9. గంటలకు పాదయాత్ర ప్రారంభ మౌతుందన్నారు.అల్లూరు నుండి ఇస్కపల్లి వరకు సాగి, మధ్యాహ్నం భోజన విరామనుమయం లో గడుపుతారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు జ్యోతి బాబూరావు, బొట్టుగుంట శ్రీ హరి నాయుడు, మొగిలి కల్లయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాలేపాటి

ఎంఇఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు:ఎంఇఒ.1గా ఆత్మకూరు మండల విద్యాశాఖాధికారి షేక్ నజీర్ బాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయనను మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో ఎంఇఒ 2 ధనలక్ష్మి, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలం చుంచులూరు ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రమేష్, రేవతి, రత్నాని, వెంకటరెడ్డి, మాధవరావు, రమణయ్య, మంజుల, ఓబయ్య, పద్మలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో,అంకితభావంతో పనిచేసి గ్రామస్తుల మన్ననలు పొందా రన్నారు.పాఠశాల అభివృద్ధికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి కోన్నా సత్యనారాయణ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నీఫ్ కుమార్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు అరుణ,ఎం ఆర్ జి రాజేంద్ర కుమార్, ఉపాధ్యాయులు రమణయ్య, అశోక్, మల్లికార్జున్, పెంచలరావు, శివ శంకరయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా 'జలజీవన్ మిషన్' పనులు

ప్రజాశక్తి-మర్రిపాడు: జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి గృహానికి తాగునీరు అందించాలని లక్ష్యంగా నిర్ణయించిన ప్రభుత్వాలు ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని అందులో భాగంగా పనులను ముమ్మరం చేసినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రవితేజ తెలిపారు. గురువారం ఆయన నందవరంలో జరుగుతోన్న జలజీవన్ మిషన్ పథకం పనులను పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ నందవరంలో పైపులైను లేనిచోట పైపులైన్లు వేసి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేస్తామన్నారు. మోడల్ స్కూల్‌లో మంచి నీరు ఉన్నందున అక్కడ ఎస్సీ బోర్లు వేసినా నాణ్యమైన నీరు వసకపోవడంతో ఎస్సీ కాలనీలో నూతనంగా వేసిన బోరు నుండి 1500మీటర్ల పైపులైను ద్వారా నీటిని అందజేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ కాలనీకి ప్రత్యేకంగా ట్యాంకు నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. భవిష్యత్‌లో ఆ ట్యాంకుకు బోర్ల నుంచి నీటి వసతి ఏర్పాటు చేసి ఎస్సీ కాలనీకి, మోడల్ స్కూల్‌కు మంచి నీటి సదుపాయం కల్పిస్తామన్నారు. ఆయన వెంట నందవరం సర్పంచ్ గాలిబోయిన రామ్మోహన్ ఉన్నారు.

'జగనన్న సురక్ష'ను ఉపయోగించుకోండి


ఆత్మకూరులో


జలదంకిలో




కావలి రూరల్‌లో


మర్రిపాడులో


సంగంలో


సీతారామపురంలో




ఉదయగిరిలో


వరికుంటపాడులో


ఆత్మకూరు రూరల్‌లో





కొడవలూరులో

ఆత్మకూరు అర్బన్:జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం అవుతాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అప్పారావు పాలెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు జెడ్పిటిసి సభ్యురాలు పెమ్మసాని ప్రసన్న లక్ష్మి అధ్యక్షత వహించారు. అనంతరం ఎంపీపీ గత వేణుగోపాల్ రెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్ర మాన్ని రూపొందించారని తెలియజేశారు. ఎంపీడీవో శ్రీహరి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ నరసింహ, ఏఓ శ్రీనివాసులు ,ఏపిఎం వెంకటమ్మ , సచివాలయం కన్వీనర్లు స్వయం సహాయక గ్రూపుల సభ్యులు, వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జలదంకి:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికీ అందజేయడానికే జగనన్న సురక్ష పథకం అని జలదంకి సొసైటీ చైర్మన్ కలిరెడ్డి రవీంద్రారెడ్డి, జమ్మలపాలెం సర్పంచ్ బుర్రి శ్రీవేణు తెలిపారు. గురువారం జమ్మలపాలెం గ్రామ సచివాలయం ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం ఆట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగి ఉండి ప్రభుత్వ పథకాలను పొందలేని, నోరు తెరచి అడగలేని వారికి కూడా లబ్ది చేకూర్చాలనే ఉద్దేశంతో సిఎం సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కుల, మతాలకు, పార్టీలకు, అతీతంగా రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం సుఖ సంతోషాలతో జీవించాలన్నదే జగనన్న ధ్యేయమన్నారు. జలదంకి సచివాలయం -2 వద్ద జరిగిన సురక్ష కార్యక్రమానికి ఆ పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలను గ్రామస్తులకు అందజేశారు.కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్ బాబు, తహశీల్దార్ సిహెచ్ హనుమంతరావు, ఏపిఎం శ్రీధర్ రావు, ఆర్‌ఐ శ్రీనివాసన్, వ్యవసాయ అధికారిని బి తైలజ, హౌసింగ్ ఏఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కావలిరూరల్:మండల పరిధిలోని రుద్రకోట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ పాలకీర్తి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ మాధవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందా లంటే ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఆ పత్రాలు ఇంటివద్ద అంది ంచి ప్రభుత్వ పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమం జగనన్న సురక్ష కార్యక్రమం అని అన్నారు. కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ మస్తాన్, సచివాలయ సిబ్బంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ద పట్టపు పాలెం లో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ పాముంది సరోజనమ్మ అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కృష్ణమోహన్, డిప్యూటీ తహశీల్దార్ జూలియా భాయ్, ఏ పి ఓ కాంతారావు, పాల్గొన్నారు.కార్యక్రమంలో ఎస్ టి ఓ లక్ష్మీ నాయక్, మండల కన్వీనర్ శ్రీనివాసులు, సచివాలయం సెక్రటరీ వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు:మండలంలోని నందవరం సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదా రులకు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తు న్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, స్థానిక సర్పంచ్ గాలిబోయిన రామసుబ్బమ్మ, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ కొంకి శ్రీనివాసులు నాయుడు, వైసిపీ నాయకులు రామ్మోహన్, కృష్ణారెడ్డి బోడవాడ సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి,చె న్ను శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, హజరత్ రెడ్డి , నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలం టీర్లు పాల్గొన్నారు.

సీతారామపురం:మండలంలోని బసినేనిపల్లి పంచాయతీలో జగనన్న సురక్ష లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ కార్యక్రమం సర్పంచ్ పల్లె విజయమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ కుల మత ,ప్రాంత, పార్టీ అనే తేడా లేకుండా ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం ఈ కార్యక్రమం ను చేపట్టారని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లో అన్ని గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం అధికారులు నాయకులు సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంఘం మండల అధ్యక్షుడు కోవూరి తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి బసిరెడ్డి కృష్ణా రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ బాలినేని మాలయ్య , తహశీల్దార్ షాజియ బేగం, ఎంపిడిఓ భార్గవి, సచివా లయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వరికుంటపాడు:మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో అధికారులు గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపిపి గడ్డ కట్ల వెంకట లక్ష్మమ్మ పాల్గొని గ్రామంలో మౌలిక వసతులను ఏర్పాటు చేసి అందరికీ సమ న్యాయం జరిగేలా అభివృద్ధి చేసి చూపడమే జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం ఈ సమావేశంలో తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పటిష్టంగా అమలు పరిచేందుకు కావలసిన సర్వేలు పూర్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయభాస్కరరావు, ఏపిఎం వైనాదాస్, ఎంపీటీసీ బల్ల ఆది లక్ష్మమ్మ, పలు శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మహేష్, వంశీకృష్ణ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉదయగిరి:జగనన్న సురక్ష పథకం తో నిరుపేదలకు వాలంటీర్లతో సచివాలయాల ద్వారా 11 ఉచిత సర్వీసులు అందిస్తున్నట్లు వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెంగళరావు నగర్ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ జగనన్న సురక్ష పథకం ప్రజలకు శ్రీరామరక్షన్ని ప్రతి గ్రామ, వార్డు, సచివాలయంలో ప్రతి కుటుంబ లోని పౌరులకు 11 సర్వీసుల వివరాలు ప్రజల వద్ద నుండి స్వీకరించి వారికి సరైన దవపత్రము లు అందజేయబడునన్నారు. అనంతరం జగనన్న లేఅవుట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్‌పి కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మండల ఉపాధ్యక్షులు గుంటుపల్లి మాలకొండ చౌదరి, సర్పంచ్ ఎం తిరుపతి, మాజీ ఎంపీటీసీ పా ముల రమణయ్య, యువ నాయకులు మేకపాటి అభినయ రెడ్డి, రాపల్లి తిరుపతి, రియాజ్, కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

అనంతసాగరం:మండలంలోని సోమశిల, పడమటి కంభంపాడు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ ప్రదీప్ ఎంపీడీఓ మధుసూదన్ రావు గురు వారం నిర్వహించారు.జగనన్న సురక్ష క్యాంపులను ఏర్పాటు చేసి అక్కడే ప్రజల సమస్యలను పరిష్కారం చూపుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరిస్తు న్నారు. కార్యక్రమంలో , ఎంపీటీసీ పెయ్యల సంపూర్ణ మ్మ, వైసీపీ మండల మాజీ కన్వీనర్ అక్కల్ రెడ్డి అంకిరెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంగం:మండలంలోని పడమటి పాలెం సచివాలయంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఆశోక్ ,ఎంపీడీఓ గోపి జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్‌పిటిసి రావుల లక్ష్మి, సర్పంచులు కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, మాజీకేలు చందన్ కుమార్ పాల్గొని లబ్ధిదా రులకు ధ్రువపత్రా లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అశోక్ మాట్లాడుతూ ప్రజలందరూ జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఇరిగేషన్ ఏఈ కృష్ణ, వెలుగు ఏపిఎం విజయలక్ష్మిహసీనంగ్ ఏఈ కరీముల్లా, ఆర్‌బి రాజ్య నారాయణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం

ప్రజాశక్తి-కావలి:మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం ఆగదని ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో తురక సీనయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఉన్న సమస్యలు నాలుగు సంవత్స రాల నుండి ఈ ప్రభుత్వం వరి ష్కరించలేదన్నారు. ముఖ్యంగా మన ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన పర్మినెంట్ హామీ నేటికీ అమలు కాలేదన్నారు. ఆప్కాస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికులపై పని భారం పెంచారన్నారు. 60 సంవత్సరాలు పేరుతో కార్మికులను నిర్బంధంగా తొలగిస్తున్నారని,వారి కుటుంబ సభ్యులలో ఒకరిని పనులలో నియమించడం లేదన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ అలవెన్సులు సక్రమంగా రావడంలేదని ఇవ్వాల్సిన పనిముట్లు, యూనిఫామ్, కొబ్బరినూనెలు, సబ్బులు ఇతర వస్తువులు కూడా ఇవ్వడం లేదని ఇది చాలా అన్యాయమన్నారు. కార్మికుల చేత పనులు చేయించు చుకుంటున్న అధికారులువాళ్లకి ఇవ్వాల్సిన వస్తువులను ఇవ్వాలన్నారు. డైలీ కార్మికులకు మూడు నెలలజీతాలురావాల్సి ఉందన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులకు రెండు నెలలకు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం కార్మికులకు ఇవ్వాల్సిన జీతాల బకాయిలు, ఇవ్వాల్సిన వస్తువులు వెంటనే ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.సిఐటియు పట్టణకార్యదర్శి వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాటాలు కొనసాగిం చాలన్నారు.కార్మికుల హక్కులపై పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు తురక శీనయ్య, కార్యదర్శి బిరదల మహేష్, నాయకులు ఒంగోలు రమేష్, శివకోటయ్య, బాబు, జేమ్స్, మహిళ నాయకులు పి.చిన్నమ్మ అప్పాల జ్యోతి, మాలచ్చమ్మ, గడ్డె రాగమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెంచలయ్య

'జగనన్న సురక్ష' పరిశీలన

ప్రజాశక్తి-జలదంకి:పంచాయతీ డివిజనల్ అభివృద్ధి అధికారిని కనకదుర్గ భవాని జగనన్న సురక్ష కార్యక్రమాలను పరిశీలించారు. గురువారం జమ్మలపాలెం సచివాలయం ఆవరణలో జరుగుతోన్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు రెండు సంవత్సరాలు వచ్చిన కూడా ఆధార్ కార్డు ఎందుకు పొందలేకపోయారంటూ అక్కడికి వచ్చిన వారిని ప్రశ్నించారు. వాలంటీర్లు ఏం చేస్తున్నారంటూ, వాలంటీర్ల తీరును విమర్శించారు. వాలంటీర్ హాజరును పరిశీలించారు. సకాలంలో చిన్నారులకు ఆధార్ కార్డులు అందజేసి ఉంటే రేషన్ కార్డులో నమోదు య్యేదని, తద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యం, సరుకులు ఆ కుటుంబాలకు అందేవన్నారు.కార్యక్రమంలో జమ్మలపాలెం సర్పంచ్ బుర్రి శ్రీ వేణి, ఎంపీడీఓ శ్రీధర్ బాబు, డిటి భరత్ కుమార్, ఇరిగేషన్ ఏఈ రోజ్ మేరీ, తదితరులు పాల్గొన్నారు.

యువగళాన్ని జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి-కావలిరూరల్ :మండలం పరిధిలోని అన్నగారిపాలెం పంచాయతీ, ఆముదాలదిన్నె పంచాయతీ, లక్ష్మీపురం, సింగిరిగిరి వారి పాలెం, ఒట్టురు గ్రామాలలో యువగళం పాదయాత్రను దిగ్విజయం నిర్వహించాలని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆ గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు అక్కడి తాగునీటి సమస్యను ఇన్‌ఛార్జ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఇన్‌ఛార్జి తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పార్టీ ముఖ్య నాయకులు వాయిల శ్రీనివాసులు, తాత శివ, పులి రమేష్ యాదవ్, నరసింహారావు, మొద్ద సుధాకర్, మంద కిషోర్, శేషయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-సంగం:స్థానిక తిరమణ తిప్ప వద్ద ఐటిఐ కళాశాల కు కేటాయించిన స్థలాన్ని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలు సందర్శిం చారు.స్థలంలో జరిగిన ఆక్రమణ లను పరిశీలించారు. ఐటిఐ స్థలంలో ఆక్రమణలు జరిగా యని, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలు వెంటనే రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు పోలీసులు అక్కడ చేరుకొని ఆక్రమణలు పరిశీలించారు. ఐటిఐ స్థలం లో ఆక్రమణలు జరిగినా, ఆక్రమ కట్టడాలు జరిగిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఐటిఐ స్థలాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



గడప గడపకు మనప్రభుత్వం

ప్రజాశక్తి-సంగం:సచివాలయం 2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి గ్రామ వైసీపీ నాయ కులు, ప్రజలు ఘన స్వాగతం పలి కారు.ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలు అందించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

లబ్దిదారులకు రూ.35వేలు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు పురపాలక పరిధిలోని ఇరిగేషన్ సచివాలయం ప్రాంగణంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీ నిర్మాణదారులకు సంఘాల నుంచి రూ.35వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ శ్రావణ కుమార్, షేక్ సర్దార్, కమిషనర్ బి.నాగేశ్వరరావు, అంకయ్య, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారయత్నం

ప్రజాశక్తి-కోవూరు:అక్షం శుభం తెలియని ఓ చిన్నారి ఆటలాడుతున్న సమయంలో కామాంధుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఈసం ఘటన మండలంలోని పాటూరు గ్రామంలో గురువారం చోటుచేసు కుంది. స్థాని కుల సమాచారం మేరకు.. తాత వద్ద సులో ఉన్న కామాం ధుడు షేక్ మీరా మొహిద్దీన్ 60ఏళ్ల బాలికపై కామ వ్యామో హంతో నిర్బంధపు ప్రదేశానికి తీసుకెళ్లాడు. చిన్నారి భయపడి కేకలేయడంతో చుట్టుపక్కల ఉన్న వారు వచ్చారు. వృద్ధుడికి దేహశుద్ధి చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడిని పోలీసులకు అప్పజెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


మాట్లాడుతున్న డిపో మేనేజర్

స్కూల్ బస్సు తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం, విశ్వనాథరావుపేట పంచాయతీలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర ,బాలికల పాఠశాల కోసం ఇటీవల ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో వేసిన ఆర్టీసీ బస్సులను డిపో మేనేజర్ రావూరి శ్రీనివాసులు, ఉదయగిరి డిపో మేనేజర్ రామకృష్ణాలు గురువారం పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిట్రగుంటలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తెల్లగుంట ,అల్లిమడుగు, ఉమామహేశ్వరపురం ,బోగోలు అరుంధతివాడ ,తిప్ప ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం ప్రభుత్వం బస్సును ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, రాఘవ్, బత్తుల రవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

ప్రజాశక్తి-కొడవలూరు:అర్హులను జల్లెడ పట్టి సంక్షేమ పథకాలు అందించే బృహత్తర కార్యక్రమమే జగనన్న సురక్ష అని డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు పేర్కొన్నారు. మండలం లోని యల్లాయపాలెం-12, సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష క్యాంపు ను నిర్వహించారు.కార్యక్రమంలో ట్రైనింగ్ డిపిఓ సాయిన్న ఎంపీడీఓ పి సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ రమాదేవి, ఎంపీపీ జి జ్యోతి, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, విజయ డెయిరీ డైరెక్టర్ సునీల్ రెడ్డి పాల్గొన్నారు.



లక్ష కుంకుమార్చన పూజలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:మండలంలోని కొస్నవాడ దేవస్థానంలో నెల్లూరు వాస్తవ్యులు పోతూరు శేష బ్రహ్మం దర్మపత్ని ప్రసూనా దేవి కుమార్తె సుహిత శ్రీ కామాక్షితాయి అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు.

8న రైతు దినోత్సవం

ప్రజాశక్తి-ఉదయగిరి: ఈనెల 8వ తేదీ కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి జయంతిని రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ ఏడీఏ చెన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్థానిక టీటీడీ కల్యాణ మండపం వేదికగా ఈ రైతుదినోత్సవం కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతులకు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను రైతులకు వివరిస్తారని తెలిపారు.



ఇందుకూరుపేటలో అన్నదానం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:మండలంలోని నిడిముసలి గ్రామ సర్పంచ్ దువ్వూరు పవనమ్మ మధుసూదన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి ఉత్సవాలలో భాగంగా శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించి దాదాపు వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి షిర్డీ సాయిబాబా ను భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం పల్లకి సేవ ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

IN THE COURT OF THE PRINCIPLE JUNIOR CIVIL JUDGE GUDUR
O.S. No. 308 / 2019

గునపాటి హరేంద్ర రెడ్డి .....వాది
Vs
బద్వేలి రాజేంద్ర ప్రతాప్ .....ప్రతివాది

To
బద్వేలి రాజేంద్ర ప్రతాప్, S/o బాలిరెడ్డి, R/o B.V. నగర్, నెల్లూరు సిటీ.

నోటీసు నిమిత్తం

పైన తెలుపబడిన కోర్టునందు మీపైన పైవాది తనకు రావల్సిన బాకీ డబ్బుల కోసం దావా వేసియున్నారు. ఆ దావా తేది. 26-07-2023 నాటికి వాయిదా వేసియున్నారు. కావున తేది.26-07-2023 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు ప్రత్యక్షంగా కాని మీ తరుపు న్యాయవాది గాని హాజరు కావల్సి ఉంది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు. ఇది కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయడమైనది.

ఇట్లు,
వాది తరుపున న్యాయవాది
K. VENKATA KRISHNAIAH, B.A., B.L., ADVOCATE,
2/226, Narasingarao Peta, GUDUR-524 101, Tirupati Dist.
Cell No.9440113977